# ఈవీఎం స్ట్రాంగ్‌రూంల పరిశీలన



సమస్యాత్మక పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అబ్జర్వర్

మధిర, నవంబర్17: మధిరలోని పాలిటెక్నికల్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈవీఎం స్ట్రాంగ్‌రూంలను ఎన్నికల పరిశీలకుడు కానా రామ్ శుక్రవారం పరిశీలించారు. మండలంలోని సమస్యాత్మక గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లను ఆయన పరిశీలించి అధికారులకు ఆయా ప్రాంతాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రధానంగా సమస్యాత్మకమైన గ్రామాల్లో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి ఓటరు స్వచ్ఛందంగా ఓటు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట మధిర రిటర్నింగ్ అధికారి జీ.గణేశ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి వెంకటేశ్వర్లు ఉన్నారు.

# బీఆర్ఎస్ సభను విజయవంతం చేయండి

మధిర, నవంబర్17: సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు అన్నారు. శుక్రవారం మధిర బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజుతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 21న మధిరలో భారీ బహిరంగ సభ జరుగుతుందని, నియోజకవర్గం నుంచి 50 వేల మంది జనసమీకరణకు నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు రంగిశెట్టి కోటేశ్వరరావు, చిత్తారు నాగేశ్వరరావు, రావూరి శ్రీనివాసరావు, కనుమూరి వెంకటేశ్వరరావు, చావా వేణు, మంకెన రమేశ్, అరిగె శ్రీనివాసరావు, మొండితోక జయాకర్, మల్లాది వాసు, బొగ్గుల భాస్కర్‌రెడ్డి, కఠారి రాఘవరావు, బిక్కి కృష్ణప్రసాద్, కరివేద సుధాకర్, మెండెం వెంకన్న, యన్నంశెట్టి అప్పారావు, సయ్యద్ ఇక్బాల్, ముత్తారపు ప్యారీ, అబ్బూరి రామన్, తొగరు ఓంకార్, కటారి రాఘవరావు, బిక్కి కృష్ణప్రసాద్, వాసిరెడ్డి ప్రసాద్, గద్దల నాని, కిరణ్, నరసింహారావు, శివ, జీ.వీ.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల

# కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు







బోనకల్ : జానకీపురం, సీతానాగారంలో పార్టీలో చేరిన వారికి కండువా కప్పుతున్న కమల్‌రాజు, ఎర్రుపాలెం : పార్టీలో చేరిన వారితో లింగాల, కొండబాల, నాయకులు

బోనకల్లు, నవంబర్17: సీతానాగారం 15 కుటుంబాలు, జానకీపురంలో మాజీ ఉపసర్పంచ్ కుక్కల ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ నుంచి శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు బంధం శ్రీనివాసరావు, చేబ్రోలు మల్లికార్జునరావు, మోదుగుల నాగేశ్వరరావు, బానోత్ కొండ, చిలకా నాగరాజు, కటారి నాగేశ్వరరావు, చలపతి, తోటకూరఅనంతరాములు, వేమూరి ప్రసాద్, రంగిశెట్టి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం, నవంబర్ 17: ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లోకి భారీగా చేరుతున్నారని బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు అన్నారు. గురువారం రాత్రి ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు గ్రామంలో జరిగిన ప్రచార కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నుంచి 100 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావుతో కలిసి కమల్‌రాజు గులాబి కండువాలు కప్పి మాట్లాడారు. కార్యక్రమంలో చావా రామకృష్ణ, పంబి సాంబశివరావు, దేవరకొండ శిరీష, శీలం కవిత, మొగిలి అప్పారావు, యన్నం అన్నపూర్ణమ్మ, సత్యానారాయణరెడ్డి, నీలం రవి, శీలం నరేందర్‌రెడ్డి, రామకోటయ్య, బాలరాఘవరెడ్డి, శ్రీనివాసరెడ్డి, సాంబశివరావు, కిశోర్‌బాబు, రవి, భాస్కర్, సుధీర్, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీ విజిల్ యాప్‌పై అవగాహన ఉండాలి

చింతకాని, నవంబర్ 17 : పల్లెల్లోని ప్రతి ఓటరుకు సీ–విజిల్ యాప్‌పై అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ రమేశ్ అన్నారు. మండల కార్యాలయంలో శుక్రవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ పల్లెల్లో ఓటరు స్లిప్పులను ప్రతి ఓటరుకు ఆయా గ్రామాల్లోని పోలింగ్ బూత్, పంచాయతి అధికారులు పంపిణీ చేస్తారని, ఎన్నికలు నిబంధనల మేరకు ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని సూచించారు. ఈ నెల 30న జరగనున్న పోలింగ్‌లో ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. సమావేశంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్, సూపరింటెండెంట్ ఎన్ రాజ్యలక్ష్మి, పలు శాఖల మండలాధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

చింతకాని, నవంబర్ 17 : చిన్నమండవ మున్నేరు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని స్టేషన్‌కు తరలించి కేసులు నమోదు చేశామని ఎస్సై రాజేందర్ శుక్రవారం తెలిపారు. ఎటువంటి కూపన్లు లేకుండా ఇసుకను ఖమ్మం తరలిస్తుండగా మార్గ మధ్యంలో పెట్రోలింగ్ చేస్తుండగా జగన్నాధపురం అడ్డరోడ్డు వద్ద పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించి ట్రాక్టర్ యజమానులపై కేసు నమోదు చేశామని తెలిపారు.

## విస్తృతంగా వాహనాల తనిఖీ



బోనకల్లు : వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్సై, సిబ్బంది

బోనకల్లు, నవంబర్17: తెలంగాణ– ఆంధ్రా సరిహద్దు ప్రాంతంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులో ఎస్సై సాయికుమార్ శుక్రవారం వాహనాలను తనిఖీ చేశారు. ఎన్నికల సందర్భంగా మద్యం, నగదు తరలిస్తూ పట్టుబడితే వాటిని సీజ్ చేస్తామన్నారు. ప్రతి వాహనదారుడు అధికారులకు సహకరించాలన్నారు.

చింతకాని, నవంబర్ 17 : జగన్నాథపురం, పందిళ్లపల్లి గ్రామాల వద్ద ఎస్సై ఆధ్వర్యంలో సిబ్బంది శుక్రవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎన్నికల నిబంధనల ప్రకారం ఏ వ్యక్తి వద్ద అయినా రూ.50వేలకు పైన నగదు ఉంటే తప్పనిసరిగా సరైన పత్రాలు కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో పోలీస్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



చింతకాని : వాహనాన్ని తనిఖీ చేస్తున్న ఎస్సై, సిబ్బంది

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

ముదిగొండ, నవంబర్ 17 : మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం సబ్‌స్టేషన్ పరిధి గ్రామాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ శ్రీనివాసరావు తెలిపారు. సబ్ స్టేషన్ నిర్వహణ, లైన్, ఇతర మరమ్మత్తుల కారణంగా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా కాదని, ప్రజలు సహకరించాలని కోరారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

ముదిగొండ, నవంబర్ 17 : ఎన్నికల గడువు సమీపిస్తున్న నేపథ్యంలో ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జడ్పీ సీఈవో అప్పారావు సూచించారు. పలు గ్రామాల్లో శుక్రవారం పర్యటించిన పోలింగ్ కేంద్రాలు సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో అశోక్, ఎంపీవో సూర్యనారాయణ, కార్యదర్శులు, బీఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సీఈవో

# గ్రామాల్లో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం





మధిర రూరల్ : మాటూరుపేటలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు, కార్యకర్తలు, చింతకానిలో....

మధిర, నవంబర్17: మధిర మున్సిపాలిటీ పరిధి మడుపల్లి, జిలుగుమాడు గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లింగాల కమల్‌రాజు గెలుపు కోరుతూ కౌన్సిలర్లు శుక్రవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మొండితోక లత, భోగ్యం ఇందిర, శీలం వెంకటరెడ్డి, ధరావత్ మాధవి, యన్నంశెట్టి అప్పారావు, తొగరు ఓంకార్, కటారి రాఘవరావు, ఇక్బాల్, చావా వేణు, కోన నరేందర్‌రెడ్డి, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

మధిరరూరల్, నవంబర్17: మధిర నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు గెలుపు కోరుతూ మండలంలో బీఆర్ఎస్ నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుపై ఓటు వేసి కమల్‌రాజును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

చింతకాని, నవంబర్ 17 : నిత్యం ప్రజలకు, నాయకులకు, అధికారులకు అందుబాటులో ఉండే ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్‌రాజును గెలిపించాలని వైస్‌ఎంపీపీ గురజాల హనుమంతరావు, సొసైటీ డైరక్టర్ తాతా ప్రసాద్, సర్పంచ్ గురజాల ఝాన్సీ అన్నారు. లచ్చగూడెం గ్రామంలో బూత్‌కమిటీ, గ్రామకమిటీతో కలిసి శుక్రవారం ఇంటింటి ప్రచారంలో వారు మాట్లాడారు. పాతర్లపాడు గ్రామంలో సర్పంచ్ కాండ్ర పిచ్చయ్య, సొసైటీ చైర్మన్ నల్లమోతు శేషగిరి ఆధ్వర్యంలో ఉఇంటింటి ప్రచారం నిర్వహించారు.

### తండ్రి గెలుపు కోసం తనయుడి ప్రచారం

ఎర్రుపాలెం, నవంబర్17: మధిర బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు గెలుపు కోరుతూ ఆయన కుమారుడు అభ్యుదయ్ శుక్రవారం మండలంలోని రేమిడిచర్ల గ్రామంలో ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుపై ఓటు వేసి తన తండ్రిను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో చావా రామకృష్ణ, పంబి సాంబశివరావు, దేవరకొండ శిరీష, శీలం కవిత, గోపాలరావు, వెంకటనర్సయ్య, ప్రకాశ్, వరప్రప్రసాద్, ఆశీర్వాదం, చిరంజీవి, భాస్కర్, సుధీర్, కలపాల ప్రవీన్, నాయకులు పాల్గొన్నారు.



ఎర్రుపాలెం : ప్రచారం నిర్వహిస్తున్న కమల్‌రాజు తనయుడు